ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 01.06.2025 సమయం 13.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో రేపు జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.
2. ముడి పామాయిల్ దిగుమతులపై సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పున పరిశీలించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.
3. రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులు, సహాయకుల పదవీ విరమణ వయస్సును ప్రభుత్వం పెంచింది.
4. రాష్ట్రంలో నైరుతి రుతు పవనాల ప్రభావంతో వారం రోజులు తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

.........................................

**హైడ్రా**

హైదరాబాద్ మహానగరంలో నాలాల్లో చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, అలాంటివారిపై సంబంధిత పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వర్షాకాలం ప్రవేశిస్తున్నందున తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన నిన్న అధికారులతో సమీక్షించారు.

డెస్క్

**ఆయిల్ పామ్**

ముడి పామాయిల్ దిగుమతులపై సుంకం తగ్గింపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునః పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. దిగుమతి

సుంకాన్ని పది శాతానికి తగ్గించాలన్న నిర్ణయం దేశీయంగా పామాయిల్ సాగు విస్తరణకు విఘాతం కలుగుతుందని అన్నారు. ఆ మేరకు కేంద్ర వ్యవసాయం శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖలు రాశారు. పామాయిల్ సాగుదారుల ప్రయోజనం కోసం దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 40 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిందని, అలా పెంచకపోగా, ఉన్న సుంకాన్ని మరింత తగ్గించడం బాధాకరమని ఆయన నిన్న హైదరాబాద్ లో విలేకరులు సమావేశంలో అన్నారు. డెస్క్

**అంగన్ వాడీ**

రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాల్లోని ఉపాధ్యాయులు, సహాయకులకు పదవీ విరమణ వయస్సు, ప్రోత్సాహకాలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయులకు ప్రస్తుతం అమలులో ఉన్న ప్రోత్సాహక నగదను లక్ష రూపాయల నుంచి రెండు లక్షలకు, సహాయకులకు 50 వేల రూపాలయ నుంచి లక్ష రూపాయకు పెంచింది. పదవీ విరమణ వయసు 65 ఏళ్లు కాగా, 60 సంవత్సరాలు దాటిన వారు స్వచ్ఛంద పదవీ విరమణకు ప్రభుత్వం అంగీకరించింది. డెస్క్

**రాష్ట్ర అవరరణ దినోత్సం**

సికింద్రాబాద్ పేరేడ్స్ మైదానంలో రేపు జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రధాన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ వేడుకల సందర్భంగా ప్రభుత్వం పలు కొత్త పథకాలు ప్రకటించే అవకాశం ఉంది. మిషన్ 26 రోజుల కింద రాజీవ్ యువ వికాసం, గ్రామ పంచాయతీ అధికారుల నియామకం, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ప్రారంభోత్సవం వంటివి ఉండవచ్చని తెలుస్తోంది.

డెస్క్

**రెవెన్యూ సదస్సులు**

రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ఎల్లుండి ప్రారంభమవతాయి. ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతాయి. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంపై ఈ సదస్సులలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని అధికారవర్గాలు తెలిపాయి.

**రెవెన్యూ సదస్సులు-సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్లుండి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు రెవెన్యూసదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, అధికారులను ఆదేశించారు. భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంపై ఈ సదస్సులలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. పీటీసీ...రాజన్న సిరిసిల్ల

**రెవెన్యూ సదస్సులు-వరంగల్**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మినహా అన్ని మండలాల గ్రామాలలో ఎల్లుండి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

పీటీసీ...వరంగల్

**రాజీవ్ యువ వికాస్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధి దారుల ఎంపిక పూర్తయ్యింది. లబ్ధిదారులకు రేపు జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవంలో మంజూరు పత్రాలను అందచేస్తారు. దీనిపై మా విలేకరి ఎంపీఆర్ శర్మ అందిస్తున్న వివరాలు..........

బైట్.............

పీటీసీ.... మల్కాజ్ గిరి

**మహిళా సాధికారత**

మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన మహిళలు వ్యవసాయంలో డ్రోన్ లు వినియోగించడం వారి సాధికారతకు నిదర్శనమని అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి ప్రభుత్వ పథకాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఇటీవల మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి ప్రశంసలు అందుకున్న మహిళలతో మంత్రులు ముచ్చటించి, అభినందించారు. కిసాన్ దీదీ..డ్రోన్ దీదీ పథకం కింద శిక్షణ పొందిన మహిళలకు రెండవ విడతగా డ్రోన్ లు అందచేస్తామని మంత్రి దామోదర్ చెప్పారు. డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు.

పీటీసీ...సంగారెడ్డి

**వాతావరణం**

రాష్ట్రమంతటా నైరుతి రుతు పవనాలు విస్తరించాయి.వారం రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. డెస్క్

**పాల దినోత్సవం**

ఈరోజు ప్రపంచ పాల దినోత్సవం జరుపుకుంటున్నారు. పాల ఉత్పత్తిపై, వాటి వినియోగంపై అవగాహన పెంచడం కోసం ఏటా జూన్ 1వ తేదీన ప్రపంచ పాల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయంగా పాల ఉత్పత్తి సాలీన రెండు శాతం పెరుగుతుండగా, పాల ఉత్పత్తిలో మన దేశం ప్రపంచంలో నాలుగవ స్థానంలో నిలిచింది. డెస్క్

**మిస్ వరల్డ్**

హైదరాబాద్ లో గత రాత్రి ముగిసిన ప్రపంచ సుందరి 72వ పోటీల్లో థాయిలాండ్ కు చెందిన ఓపల్ సుచతా చువాంగ్ స్రీ విజేతగా నిలిచారు. ఇథియోపియాకు చెందిన హసెట్ డెరెజె ఆడ్మాస్ మొదటి రన్నరప్ గా, పోలాండ్ కు చెందిన మజా క్లాడ్ జా రెండవ రన్నరప్ గా, మార్టెనిక్ కు కు చెందిన ఆర్లీ మూడవ రన్నర ప్ గా నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా 108 మంది సుందరీ మణులుపోటీ పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజేతకు శుభాకాంక్షలు తెలిపారు.

డెస్క్

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈ రోజు భక్తుల రద్దీ బాగా పెరిగింది. స్వామివారి దర్శనార్థం దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడుతోంది. స్వామి ప్రత్యేక దర్శనానికి దాదాపు గంట, మామూలు దర్శనానికి కనీసం మూడుగంటల సమయం పడుతోంది.

పీటీసీ...యాదాద్రి భువనగిరి

**గిరిజన ప్రదర్శశాల**

భద్రాచలంలోని గిరిజన ప్రదర్శన శాల అభివృద్ధికి కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ కోటి రూపాయలు విరాళం ప్రకటించిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ తెలిపారు. కాగా, భద్రాచలం ప్రదర్శనశాల స్ఫూర్తితో అన్ని ఐటీడీఏల్లో వీటి ఏర్పాటుకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధన అనసూయ సీతక్క హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.
పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం

................ వికసిత్ కృషి సంకల్ప అభియాన్ - పొలాస

పిటిసి మహదేవ్

**పంటలు ఎరువులు**

పంటల సాగులో రసాయన ఎరువులు తక్కువగా వాడడం వల్ల సాగు వ్యయం తగ్గడంతో పాటు అధిక దిగుబడికి అవకాశం ఉంటుందని జగిత్యాల జిల్లా పొలస వ్యవసాయ పరిశోధన సంస్థ ఏడీఆర్ డాక్టర్ శ్రీలత అన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 7వ తేదీన చిత్రవేణి గూడెంలో కేంద్ర పథకం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెపారు. ఈ పథకంపై ఆమె ఆకాశవాణితో మాట్లాడుతూ.......

బైట్

పీటీసీ...జగిత్యాల

సమాన్ని జగిత్యాల జిల్లాలోని చిత్రవేణి గూడెం లో ఈనెల 7 వ తేదీన నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా పొలస వ్యవసాయ పరిశోధన సంస్థ ఏ డి ఆర్ డాక్టర్ శ్రీలత ఆకాశవాణి కి తెలిపారు. శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు పంటల సాగు - అధిక దిగుబడి, తక్కువ రసాయనాల వినియోగం - నూనెగింజల సాగు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు మేలు చేసేలా వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటారని తెలిపారు

**ఆడియో బైట్ డా . శ్రీ లత**

ఏడీఆర్ పొలాస వ్యవసాయ పరిశోధన సంస్థ

**రాష్ట్ర అవతరణ – వరంగల్**

వరంగల్ కోట లోని ఖుష్మహల్ మైదానంలో రేపు రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తారు. జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద చెప్పారు.

పిటిసి, వరంగల్